

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 18, నవంబర్ 2023 పేజీలు: 04

# ఆశీర్వదిస్తే అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా

## ఎర్రబెల్లికి ఓటేస్తే మళ్లీ బానిసలుగా మిగిలిపోతాం..

- ప్రజల మనోభావాలు అంటే ఆయనకు ఏమాత్రం లెక్కలేదు
- మీ ఇంటి ఆడబిడ్డను.. ఒక్క ఛాన్స్ ఇవ్వండి..
- పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం..
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని యశస్విని రెడ్డి..

3



# స్కీమ్‌ల పేరిట ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్కామ్‌లు

- భూములు, చెరువులే కాదు.. పథకాలనూ కబ్జా చేసిన ఘనుడు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి
- పేదలు పథకాలకు అర్హులు కారా? ఎమ్మెల్యే అనుచరులు, బంధువులే పథకాలకు అర్హులా?
- ప్రజల సొమ్మును అత్తమామలకు దానం..
- రేషన్ కార్డుల్లేక నిరుపేదల పరేషాన్..
- ఎల్‌బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి



వివరాలు 02లో..



## అచ్చంపేటలో జోరు పెంచిన

# కారు స్పీడ్..

- ప్రజలు ఆశీర్వదించి మరో అవకాశం ఇవ్వండి..
- గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వలకు ఘన సన్మానాలు

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారగొండ వెంకటేష్ నవంబర్ 17:

అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గువ్వల బాలరాజు కారు స్పీడ్ ను పెంచుతూ ప్రచారంలో దూసుకవెళ్తున్నారు. శుక్రవారం అచ్చంపేట మండల పరిధిలోని ఊరూర ఎన్నికల ప్రచారం నిర్వహించిన అచ్చంపేట అసెంబ్లీ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గువ్వల బాలరాజు పాల్గొన్నా రు. అచ్చంపేట మండల పరిధిలోని చీన్యతండా, దాస్యతండా జోగ్యతండా, దేవులతండా, మన్నేవారి మిగతా 2లో..









# అచ్చంపేటలో జోరు పెంచిన కారు స్పీడ్..



(మొదటిపేజీ తరువాయి..)

పల్లి, మార్లపాడు తండా గ్రామాలలో నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు పర్యటించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన గువ్వల బాలరాజుకు ఆయా గ్రామాల, తండాల ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ, పూల వర్షం కురిపిస్తూ, బ్యాండు, భజంతులతో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. అచ్చంపేట అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేసిన నన్ను మీయొక్క అమూల్యమైన ఓటుతో ఆశీర్వదించాలని కోరారు. అచ్చంపేట అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైతుందని, మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్, బిజెపి నాయకుల మాటలు నమ్మి మోస పోవద్దు అన్నారు. అభివృద్ధి పతంలో తీసుకెళ్తున్న బీఆర్ఎస్ పార్టీకి మీ ఓటు వేయాలన్నారు. 60 ఏళ్లుగా పాలించిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను అన్ని రంగాల్లో చేసిన ఘనత వారిది కాదా అని ప్రశ్నించారు. ఏ మొహం పెట్టుకొని ఓట్ల కోసం తిరుగుతున్నారని వ్యంగ్యంగా ప్రశ్నించారు. ప్రజలందరూ మీరు చేసిన కార్యక్రమాలు తెలంగాణలో ఏ విధంగా ఉన్నాయో ప్రజలు తిరస్కరించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న పదేళ్లలో అచ్చం పేట నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి జరిగిందో లేదో ప్రజలకు తెలుసునని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మండల పార్టీ అధ్యక్షుడు పర్వతాలు ముదిరాజ్, పిఏసిఎస్ చైర్మన్ మందడి రాజిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, మాజి మున్సిపల్ చైర్మన్ తులసి రామ్ నాయక్, నాయకులు లోక్యనాయక్, రాజేశ్వర్ రావు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువ కార్యకర్తలు, అన్ని గ్రామాల ప్రజలు, మహిళలు, పార్టీ శ్రేణులు తండోపతండాలుగా పాల్గొన్నారు.

# స్కీమ్‌ల పేరిట ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్కామ్‌లు





హైదారాబాద్/నేటి ఫోకస్ న్యూస్-నవంబర్ 18:

ప్రభుత్వ భూములు, చెరువులే కాకుండా ప్రభుత్వ పథకాలను కూడా కబ్జా చేసిన ఘనత ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిదని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం, శుక్రవారం చంపాపేట, గడ్డి అన్నారం, చ్మైతన్యపురి, నాగోల్ డివిజన్‌లలో కార్పొరేటర్లు వంగా మధుసూదన్‌రెడ్డి, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, రంగ నర్సింహ్మాగుప్త, చింతల అరుణ సురేందర్‌యాదవ్‌లతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ...ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి నేటి వరకు రేషన్ కార్డులు ఇవ్వలేని కేసీఆర్ ప్రభుత్వ పథకాలను ఏవిధంగా అమలు చేస్తాడన్నారు. కేసీఆర్‌కు తమ కుటుంబం ఆస్తులు పెంచుకోవడంపై ఉన్న శ్రద్ధ, పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడంపై లేదని ధ్వజమెత్తారు. ప్రతీ పథకానికి రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటారని, కేసీఆర్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వక పోవడం వల్ల ఎంతో మంది నిరుపేదలు ప్రభుత్వ పథకాలకు అర్హులు కాలేక పోతున్నారన్నారు. ఓవైపు కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా..ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డులు ఉన్నవారే అర్హులని పేర్కొనడంలో కేసీఆర్ కుటిల నీతి ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పథకాలను కేవలం తమ ఎన్నికల స్టంట్‌గా మార్చుకుందే తప్ప, నిరుపేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో కాదన్నారు. ప్రతీ పథకాన్ని నిరంతర ప్రక్రియ అని పేర్కొంటూ, మొదట తమ అనుచరులకు పథకాలను వర్తింపజేసి మొత్తం ప్రజలందరికీ న్యాయం చేస్తున్నట్లుగా తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారు తప్ప నిజమైన అర్హులకు న్యాయం చేయాలనే ఉద్దేశం కేసీఆర్ ప్రభుత్వానికి లేదన్నారు. దళితబంధు, బీసీబంధు పథకాలను ఎంతమందికి ఇచ్చారో, ఎవరెవరికి ఇచ్చారో చూస్తేనే కేసీఆర్ మరియు స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిల మోసపూరిత వైఖరి అర్థమవుతోందన్నారు. సొంత జాగా ఉంటే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని 2018 బడ్జెట్‌లో పేర్కొన్న కేసీఆర్ ప్రభుత్వం, ఆ పని చేయకుండా ఇపుడు రూ.3 లక్షలు ఇస్తామని చెబుతూ ప్రజలను మోసం చేస్తోందన్నారు. గృహలక్ష్మి పథకాన్ని కూడా ఓట్ల కోసమే ప్రకటించారు తప్ప ఆ పథకాన్ని అమలు చేసిన దాఖలాలు కానీ, అమలు చేయాలనే ఉద్దేశం కానీ కేసీఆర్ ప్రభుత్వానికి లేదన్నారు. ప్రతిపక్షం నుంచి అధికార పక్షానికి అమ్ముడుపోయిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఓవైపు తాను భూకబ్జాలు చేస్తూ, కబ్జాలకు తన అనుచరులను ప్రోత్సహిస్తూ భూబకాసురుడిగా మారాడన్నారు. ప్రభుత్వ పథకా టలను మొదట తన అనుచరులకు, బంధువులకు మాత్రమే అందేలా చూడ డం తప్పేముందని నిస్సిగ్గుగా పేర్కొంటున్న సుధీర్‌రెడ్డి వైఖరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. తన అనుచరులు, బంధువులు అయినంత మాత్రాన ప్రభుత్వ పథకాలకు అర్హులు కాదా అని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అంటున్నాడని, నిజమైన నిరుపేదలు ఈ పథకాలకు అర్హులు కాదా అని సామ రంగారెడ్డి ప్రశ్నించారు. తన భజనపరులపై, బంధువులపై చూపే శ్రద్ధ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలపై చూపలేదన్నారు. ఏ చిన్న పని చేసినా ఫొటోలు దిగి ప్రచారం చేసుకునే సుధీర్‌రెడ్డి, చేయని పనులను చేసినట్లుగా పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో, యానిమేషన్ చిత్రాలో పబ్లిసిటీ చేసుకునే సుధీర్‌రెడ్డి, తన అత్తమామలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చిన విషయాన్ని ప్రజల ముందు ఎందుకు ఉంచలేదని సామ రంగారెడ్డి ప్రశ్నించారు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టుగా ప్రజల సొమ్మును అత్తమామలకు దానం చేసిన ఘనత ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిదన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన కావాలన్నా, ఎల్‌బీ నగర్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అరాచకాలు పోవాలన్నా బీజేపీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌ను నమ్మితే కరెంటు తీగలపై ఉయ్యాల ఊగినట్టేనన్నారు. బీజేపీ పాలనలో ఎలాంటి ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి ఉండదనడానికి ప్రధాని నరేంద్రమోడి పరిపాలనే నిదర్శనమన్నారు. బీజేపీని గెలిపిస్తే నిజమైన అర్హులకు న్యాయం జరుగుతుందన్నారు.

**సుధీర్‌రెడ్డి అరాచకాలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి: వంగా మధుసూదన్‌రెడ్డి**

**చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ..ఎన్నో ఏళ్ల నుండి ఎలాంటి పదవి లేకున్నా అనునిత్యం ప్రజాసేవలో ఉన్న సామ రంగారెడ్డిని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత చంపాపేట డివిజన్ ప్రజలపై ఉందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు పేదలు దరఖాస్తు చేసుకుంటే రూ.20 వేలు, రూ.30 వేలు ఇప్పించే ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తన అత్తమామలకు మాత్రం రూ.19 లక్షలు ఇప్పించుకున్నాడన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేసిన అవినీతి ఇది ఒక మచ్చుతునక మాత్రమే అన్నారు. సుధీర్‌రెడ్డి అవినీతి బాగోతాలు కోకొల్లలు అని అన్నారు. సుధీర్‌రెడ్డి అరాచకాలకు ఓటుతో బుద్ధి చెప్పి బీజేపీని గెలిపించాలని మధుసూదన్‌రెడ్డి కోరారు.**

**బీజేపీలో భారీగా చేరికలు..:** బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డికి ఎన్నికల ప్రచారంలో ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. యువత, మహిళలు భారీ సంఖ్యలో బీజేపీలో చేరుతున్నారు. వివిధ మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు సామ రంగారెడ్డికి మద్దతు ప్రకటించాయి. ప్రతీ డివిజన్‌లో, ప్రతీ కాలనీలో బీజేపీ, అనుబంధ సంఘాల శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి.









## ఆశీర్వదిస్తే అందుబాటులో ఉండి

# అభివృద్ధి చేస్తా..



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 17:**

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ప్రజలంటే లెక్కలేదు. వ్యక్తిని మళ్లీ ఎన్నకుంటే బానిసలుగా మిగిలిపోక తప్పదని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి అన్నారు. ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేసి చూపిస్తానని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి అన్నారు.శుక్రవారం తొర్రూర్ మండలంలోని వెంకటపురం, కేవులతండా, దుబ్బ తండా, అమర్ సింగ్ హరిపిరాల గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ - పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డికి బతుకమ్మలతో, బోనాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం నిర్వహించిన సభలో యశస్విని రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం,కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ బందీ అయింది.తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మారుస్తానని చెప్పి, అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసిఆర్ ది. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులందరికీ ఆరు గ్యారెంటీ కార్డులు అమలుచేసి మాట నిలబెట్టుకుంటాం.తొర్రూర్ సభలో కేసీఆర్ మాట్లాడుతూ గిరిజనులకు గిరిజన బంధువు ఇస్తానని, మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. గతంలో చెప్పిన దళిత బంధు ఏ ఒక్క లబ్ధిదారునికి ఇవ్వకపోగా, ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడానికి గిరిజన బంధు మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. గిరిజన సోదరులకు పెద్దపీట వేసిన పార్టీ కాంగ్రెస్ మన పక్క నియోజకవర్గానికి చెందిన బలరాం నాయక్ గారిని కేంద్రమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ రాబోయే ఎన్నికల్లో ఓటు వేసే ముందు గిరిజన సోదరులు, ప్రజలందరూ ఒకసారి ఆలోచించాలని,తొమ్మిది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి రాబోయే 13 రోజులు నాకోసం కష్టపడండి, వచ్చే ఐదు సంవత్సరాలు మీకోసం కష్టపడతామన్నారు. ఎమ్మెల్యేగా నేను గెలిచిన తర్వాత నాకు వచ్చే జీతానికి కూడా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం ఉపయోగిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికులు లాగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మాజీ మండల అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, యాతి రాజారావు మనవరాలు శైలజ,స్థానిక కౌన్సిలర్ తూనం రోజా,గ్రామాల అధ్యక్షులు మొగుళ్ళ లింగన్న గౌడ్, హపావత్ గోపి,తోట అశోక్, వెంకట్ రెడ్డి, నాయకులు బాలు నాయక్, రాయపల్లి రాజు,హాపావత్ సురేందర్,కిషన్ రెడ్డి, జాతోత్ నరేష్, బిచ్యా తదితరులు పాల్గొన్నారు.









# రాష్ట్రస్థాయిలో గెలుపొంది జాతీయ స్థాయికి..

**నెల్లికుదురు (నేటి ఫోకస్న్యూస్)-నవంబర్ 17:**

మండలం కేంద్రం లోని జడ్పీహెస్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఎన్టిపిసి వారు నిర్వహించినటువంటి రాష్ట్ర స్థాయి చిత్ర లేఖనం కాంపిటీషన్లో మొదటి బహుమతి ప్రత్యేక బహుమతి పొంది జాతీయస్థాయికి ఎంపిక కావడం భీమ్లా తండకు చెందిన విద్యార్థి బానోత్ ఆనంద్ మొదటి బహుమతి రూ.50,000/-పొందడం జరిగింది. మునిగలవీడు గ్రామానికి చెందిన విద్యార్థి బొల్లికొండ ధనుష్ కుమార్ రూ.7500/- ప్రత్యేక బహుమతి గెలుపొందడం జరిగింది. విద్యార్థుల విజయానికి బాటలు వేసినటువంటి డ్రాయింగ్ టీచర్ దొరపల్లి రాజేష్ విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది. మొదటి బహుమతి పొందిన విద్యార్థి ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు డిసెంబర్లో వెళ్ళనట్లు ప్రధాన ఉపాధ్యాయులు ఎన్.స్వప్న తెలపడం జరిగింది. కె.రామ్మోహన్ రెడ్డి,గండి సత్యనారాయణ, సుదర్శన్, మోహనా చారి, రామస్వామి, నాగరాజు పాల్గొన్నారు.



# ఎల్బీనగర్‌కి అధిక నిధులు తీసుకొస్తా..

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్







**హైదారాబాద్/(నేటి ఫోకస్‌న్యూస్) -నవంబర్ 18:**

మనసురాబాద్ డివిజన్లో జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రపురి కాలనీ, సహారా ఎస్టేట్ కమ్యూనిటీ హాల్లో కాలనీ సభ్యులతో సమావేశం అయిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్. ఆ తర్వాత లలిత నాగలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతో సుధీర్ రెడ్డి అధికార దుర్వినియోగం చేస్తున్నాడు. అధికార యంత్రాంగంతో మీ కాలనీ ప్రెసిడెంట్లను బెదిరించిన విధంగా, నా కార్యకర్తలను, అనుచరులను కూడా బెదిరించాలనుకున్నడు.దమ్ము ధైర్యం ఉంటే ప్రజాస్వామ్యయుతంగా నన్ను ఎదుర్కోవాలని హితబోధ చేశారు. ప్రజలు మౌనాన్ని వీడి ఓట్లతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు ఒక విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ వ్యతిరేక ఓటును చీల్చే ప్రయత్నం బిజెపి చేస్తుందని తద్వారా బిఆర్ఎస్ గెలుపుకు సహకరిస్తుందని, దొరల పాలన,రౌడీల పాలనకు స్వస్తి పలకాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని పిలుపునిచ్చారు. మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిస్తే ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో భాగస్వామ్యం పొందే అవకాశం ఉంది. తద్వారా నాకున్న దేశ విదేశీ పరిచయాలతో నియోజకవర్గానికి దేశంలోనే అన్నిటికంటే అత్యధిక నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని ఆవాసయోగ్య ఆరోగ్య నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో



స్వర్ణ మాధవి, డివిజన్ ప్రెసిడెంట్ బుడ్డ సత్యనారాయణ, కాలనీ అసోసియేషన్ బృందం, ప్రజలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో దూసుకెళ్తున్న కారు..

- జోరుగా ప్రచార హోరు

**ఉప్పల్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 17:**

ఉప్పల్ నియోజకవర్గ నాచారం 6వ డివిజన్ అన్నపూర్ణ కాలనీ పోచమ్మ టెంపుల్ రాఘవేంద్ర నగర్ కాలనీలో బూత్ క్లస్టర్ ఇంచార్జ్ ఆష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ ప్రతి కుటుంబానికి 500 కి గ్యాస్ సిలిండర్ అర్హులైన ప్రతి ఆడబిడ్డకు సౌభాగ్య లక్ష్మి పేరుతో జీవన భృతి నెలకు 3000 అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి అన్నపూర్ణ పథకం ద్వారా అందరికీ సన్న బియ్యం అందజేయడం మరియు కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పథకం ద్వారా దురదృష్టవశు ఏ కుటుంబంలోనైనా ఒక వ్యక్తి మరణించితే ఆ వ్యక్తి కుటుంబం వీధిన పడకుండా మన కేసీఆర్ ఆ కుటుంబానికి అండగా నిలిచి పెద్దన్న లాగా 5 లక్షలు కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పేరుతో ఇవ్వడం జరుగుతుందని అలాగే మేనిఫెస్టో పథకాలను ప్రజలకు వివరిస్తూ బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజబాబు మారయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధి చేసిన వారిని గెలిపిద్దాం..

**అమ్రాబాద్( నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 17:**

అచ్చంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ గ్రామపంచాయతీ పరిధిలో చెంచు కాలనీలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ నిమ్మల శ్రీనివాసులు మాట్లాడుతూ 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటి ప్రచారంలో నిర్వహించామన్నారు. ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచించాలని, పనిచేసే ప్రభుత్వాన్ని మరో మారు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాలాటి రాజు, రమణ, మహేష్ ,మల్లేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**ప్రశాంత్ నగర్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం..**

ప్రశాంత్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్రాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సైదులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తోనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని, మ్యానిఫెస్టోను వివరించి మరోసారి కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించి కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఎం కృష్ణయ్య, నరసింహ, శివ, నిరంజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



